


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 26-09-2026 | సంపుటి - 31 | సంచిక - 124 | రూ : 4 | పేజీలు: 8



ఐక్యతే చాటిన తెలంగాణ

- ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం
- రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదు :డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సాగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ ప్రజలు ఐక్యతను చాటి చెప్పారని గుర్తు చేశారు. శుక్రవారం సాయంత్రం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఇప్పటివరకు జరిగిన నిమజ్జనాల వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని చెప్పారు. గతేడాది 1.15 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని, ఈసారి సంఖ్య పెరిగిందన్నారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్లు, ఇండ్లు, వ్యక్తిగత ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను కలిపితే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.5 నుంచి 4 లక్షల వరకు ఉండే అవకాశం ఉందని వివరించారు. శుక్రవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 88 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని తెలిపారు. ఇంకా మిగతా విగ్రహాలు శనివారం ఉదయానికి ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. మతపరమైన అంశాలను గౌరవిస్తూ నగరంలో శోభాయాత్రలు మధ్యాహ్నం కొంత ఆలస్యంగా ప్రారంభమయ్యాయని తరువాయి 2లో

కేరళం నుంచే
కాంగ్రెస్ సునామీ

దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి.. అదే నా కల



- సంఘ్ పరివార్ పాలనలో.. ఓటు, పార్టీ, గుర్తు, నిధుల చోరీ
- ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న మోదీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం
- ఆర్యదాన్ ముహమ్మద్-2026 ఉత్తమ పబ్లిక్ సర్వెంట్ అవార్డు స్వీకరణ

హైదరాబాద్: దేశానికి ముప్పుగా మారిన సంఘ్ పరివార్‌ను ఓడించేందుకు అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశాన్ని తరువాయి 2లో




గంగమ్మ ఒడికి
ఖైరతాబాద్ బడా గణేష్

- హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి
- 69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం
- క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం
- పటిష్ఠ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన వేడుక

హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర తరువాయి 2లో

బ్రహ్మోస్ దెబ్బకు
పాక్‌కు నిద్ర కరవు

- అమేథీ ఏకే-203 రైఫిళ్లు నక్సలైట్లను వణికిస్తున్నాయన్న అమిత్ షా
- నేరాల అడ్డా నుంచి రక్షణ ఉత్పత్తుల కేంద్రంగా మారిన యూపీ
- భారత్ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.లక్ష కోట్లు దాటింది
- దాదాపు 80 దేశాలకు రక్షణ పరికరాలు ఎగుమతి చేస్తున్న భారత్ 2లో



ఐఐటీల్లో పెరుగుతున్న మరణాలు

పదేళ్లలో డబుల్

- ఐఐటీల్లో 20 ఏళ్లలో 171 మంది విద్యార్థులు మృతి
- 2016 తర్వాత 120 మరణాలు నమోదు
- ఖరగ్‌పూర్ ఐఐటీలో అత్యధికంగా 29 మంది మృతి
- గత ఐదేళ్లలో 74 మంది విద్యార్థులు మృతి
- 2025లో అత్యధికంగా 16 మరణాలు నమోదు
- 2026లో సెప్టెంబర్ 18 నాటికే 13 మంది మృతి



ఐఐటీ.. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఒకటి. ఇక్కడ సీటు కోసం విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడతారు. కానీ అదే క్యాంపస్‌లలో విద్యార్థుల ఆత్మహత్యలు, అసహజ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2006 నుంచి 2026 సెప్టెంబర్ తరువాయి 2లో

ఖరీదైన ఇళ్లలో బెంగళూరు టాప్..
హైదరాబాద్ నాలుగో ర్యాంక్

- రూ. 2 కోట్ల నుంచి రూ.5 కోట్ల ఇళ్ల అమ్మకాల్లో బెంగళూరు దేశంలోనే టాప్
- అమ్మకాల విలువలో ఎన్‌సీఆర్, ముంబైలను అధిగమించిన సిలికాన్ సిటీ
- జాబితాలో నాలుగో స్థానంలో నిలిచిన హైదరాబాద్
- దేశంలో ఖరీదైన ఇళ్ల కొనుగోళ్లు పెరుగుతున్నాయని స్పష్టం చేసిన నివేదికలు



దేశంలో ఖరీదైన ఇళ్ల మార్కెట్‌లో బెంగళూరు నగరం సరికొత్త రికార్డు సృష్టించింది. 2026 ప్రథమార్ధంలో (జనవరిజూన్) రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య ధర కలిగిన నివాస గృహాల విక్రయాల్లో బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్), ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లను సైతం బెంగళూరు అధిగమించింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ తరువాయి 2లో



దీన్‌దయాళ్ బాటలోనే
వికసిత్ భారత్: మోదీ

- దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య

స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం 2లో

భారత్ భయంతో దావూద్‌కు
ఐఎస్ఐ కొత్త రక్షణ

- దావూద్ ఇబ్రహీం విషయంలో పాక్ ఐఎస్ఐ వ్యూహం మార్పు
- భారత్ ఆపరేషన్ భయంతో కరాచీ పోర్టు సమీపంలోకి నివాసం
- మాదకద్రవ్యాల వ్యాపారం కంటే దావూద్ రక్షణకే అధిక ప్రాధాన్యం
- డీ-కం పెనీలో అనారోగ్యం, వారసత్వ పోరుతో అంతర్గత సంక్షోభం



కేరళం నుంచే కాంగ్రెస్ సునామీ

హైదరాబాద్: దేశానికి ముప్పుగా మారిన సంఘ్ పరివార్‌ను ఓడించేందుకు అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశాన్ని కులం, మతం, ప్రాంతం, భాష ప్రాతిపదికన విభజించేందుకు అది కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కేరళం నిలంబూర్‌లో శుక్రవారం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక ఆర్యదాన్ ముహమ్మద్ 2026 ఉత్తమ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి అందుకున్నారు. ఈ అవార్డు పొందిన తొలి కేరళం రాష్ట్రేతర వ్యక్తిగా రేవంత్ నిలిచారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన విస్తృత కార్యక్రమాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా అవార్డు ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. దేశంలో మతోన్మాద శక్తులైన భాజపా, ఎన్డీఏ బలగాలు ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నాయన్నారు. ఓటు, పార్టీ, పార్టీ గుర్తు, నిధులు, ప్రజాస్వామ్య పునాదులతో పాటు యువత భవిష్యత్తును చోరీ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. నరేంద్రమోదీదీ అదే తీరని ధ్వజమెత్తారు. రాజ్యాంగబద్ధ సంస్థలైన ఈసీఐ వంటివి అపహాస్యం అవుతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఆర్యదాన్ ముహమ్మద్ స్ఫూర్తిగా పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. దిల్లీ ఎర్రకోటపై ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ త్రివర్ణ పతాకం ఎగురవేయలన్న లక్ష్యంతో... కాంగ్రెస్ రాజకీయ సునామీ సృష్టించాలని పిలుపునిచ్చారు.

సెక్యులరిజం వైపు నిలబడిన కేరళం...

'కేరళం నాకు ఎంతో ఇష్టం. వచ్చినప్పుడల్లా ఇక్కడి ప్రజల నుంచి ఘనమైన స్వాగతం లభించింది. రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో భారత్‌జోడో యాత్ర, కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చా. కేరళం నా మనసుకు ఎంతో దగ్గర. మీరంతా సెక్యులరిజం వైపు నిలబడినందుకు ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీకి, మా నాయకులకు అండగా నిలిచారు. ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో చాణక్యుడు. నిలంబూర్‌లో బలమైన నాయకుడు. స్వాతంత్ర్యానికి ముందు 1935లో పుట్టారు. స్వాతంత్ర్యం, సెక్యులరిజం, రాజ్యాంగం కోసం పోరాడారు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. నిజమైన కాంగ్రెస్ వ్యక్తి. ఏడు దశాబ్దాలపాటు పార్టీకి సేవ చేశారు. ఆయన సంస్మరణార్థం నెలకొల్పిన ఈ అవార్డును స్వీకరించి ధన్యుడినయ్యా. అవార్డును కాంగ్రెస్ కార్యకర్తగా తీసుకుంటున్నా. రాహుల్‌గాంధీ సైన్యంలో నేనొక సైనికుణ్ని.

జీవితంలో అన్నీ సాధించా...

నేను 200623 వరకు అన్నీ సాధించా. 2006లో జడ్పీటీసీ సభ్యుడిగా నా రాజకీయ జీవితం ప్రారంభమైంది. 2007లో ఎమ్మెల్సీ అయ్యా. 2009, 2014లలో ఎమ్మెల్యేగా, 2019లో ఎంపీగా గెలిచా. ఆ తరువాత కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీ నన్ను పీసీసీ అధ్యక్షుడిని చేశారు. సీఎం కూడా అయ్యా. నా లక్ష్యం, కోరిక నెరవేర్చుకున్నా. నాకు ఇంకేమీ కోరికల్లేవు. జీవితంలో అన్నీ సాధించా. జీవితం పూర్తి సంతృప్తిగా ఉంది.

మనమంతా రాహుల్ వెంట ఉండాలి

నాకు రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్న కోరిక ఒక్కటే మిగిలింది. ఆయన ప్రధాని అయితే ప్రజాస్వామ్యం కాపాడటంతోపాటు సామాన్య ప్రజలకు స్వేచ్ఛ లభిస్తుంది. ఈ లక్ష్యసాధన కోసం మనమంతా ఆయన వెంట ఉండాలి. అన్ని రాష్ట్రాలు ఆయన కల్పించిన ఆశావహ దృక్పథాన్నివింటున్నాయి. అందరూ రాహుల్‌కు అండగా నిలిచి, దేశాన్ని మతోన్మాదశక్తుల నుంచి కాపాడాలి. గాంధీ కుటుంబం దేశానికి ఎంతో చేసింది. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం తమ ప్రాణాలు అర్పించారు.

ఐక్యతే చాటిన తెలంగాణ

రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సాగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ ప్రజలు ఐక్యతను చాటి చెప్పారని గుర్తు చేశారు. శుక్రవారం సాయంత్రం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఇప్పటివరకు జరిగిన నిమజ్జనాల వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని చెప్పారు. గతేడాది 1.15 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని, ఈసారి సంఖ్య పెరిగిందన్నారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్లు, ఇండ్లు, వ్యక్తిగత ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను కలిపితే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.5 నుంచి 4 లక్షల వరకు ఉండే అవకాశం ఉందని వివరించారు. శుక్రవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 88 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని తెలిపారు. ఇంకా మిగతా విగ్రహాలు శనివారం ఉదయానికి ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. మతపరమైన అంశాలను గౌరవిస్తూ నగరంలో శోభాయాత్రలు మధ్యాహ్నంకొంతఆలస్యంగాప్రారంభమయ్యాయని వివరించారు. దీంతో నిమజ్జనాలు కొంత ఆలస్యంగా కొనసాగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో నిమజ్జనాల కోసం గత పది రోజులుగా సుమారు 25 వేల మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా టీజీఎస్పీ, ఆర్ఏఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఆక్టోపస్ బలగాలను మోహరించినట్లు డీజీపీ తెలిపారు. డీజీపి రిజర్వ్ నుంచి ఐదు కంపెనీలను కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో భారీగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ కేంద్రాల ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. క్రేన్లు, ఇతర అత్యవసర సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్, కలెక్టర్ తదితరులతో ఏరియల్ సర్వే ద్వారా కూడా పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా గత పది రోజుల్లో 13 మంది మృతి చెందడం బాధాకరమని డీజీపీ ఆవేదన వ్యక్తం చేశారు.

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ బడా గణేష్

ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులను మిగులుస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. దేశ రక్షణ ఉత్పత్తుల తయారీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో శుక్రవారం జరిగిన 'ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన' (యూపీఐటీఎస్)ను ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యూపీ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా లక్నోలో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణుల గురించి అమిత్ షా ప్రత్యేకంగా ప్రస్తావించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, అమేఠీలో తయారవుతున్న ఏకే 203 అసాల్ట్ రైఫిళ్లు నక్సలైట్లు, ఉగ్రవాదులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల సమన్వయంతో, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అమిత్ షా ప్రశంసించారు. ఒకప్పుడు నేరాలు, వలసలకు నిలయంగా ఉన్న రాష్ట్రం, నేడు రక్షణ సామాగ్రి, వాహన శ్రేణి, వైద్య పరికరాల తయారీకి గమ్యస్థానంగా మారిందని కొనియాడారు. మెరుగైన శాంతిభద్రతల వల్లే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' పథకం అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 12 ఏళ్ల క్రితం ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం నేడు సత్ఫలితాలను ఇస్తోందని షా తెలిపారు. ప్రస్తుతం భారత్ రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 1 లక్ష కోట్లు దాటిందని, దాదాపు 80 దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందని, ఇందులో యూపీ పాత్ర కీలకమని అన్నారు. లక్నోలోని బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీని 2025 మేనెలలో ప్రారంభించగా, తొలి బ్యాచ్ క్షిపణులను 2025 అక్టోబర్ లో విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు.

బ్రహ్మోస్ దెబ్బకు పాక్‌కు నిద్ర కరవు

దేశంలో ఖరీదైన ఇళ్ల మార్కెట్‌లో బెంగళూరు నగరం సరికొత్త రికార్డు సృష్టించింది. 2026 ప్రథమార్ధంలో (జనవరిజూన్) రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య ధర కలిగిన నివాస గృహాల విక్రయాల్లో బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్), ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లను సైతం బెంగళూరు అధిగమించింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ 'క్రె మ్యాట్రిక్స్' తన తాజా నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. నివేదిక ప్రకారం, ఈ ఆరు నెలల కాలంలో బెంగళూరులో రూ. 31,216 కోట్ల విలువైన 11,556 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఇదే సమయంలో ఎన్‌సీఆర్‌లో రూ. 27,125 కోట్లు, ముంబైలో రూ. 21,952 కోట్ల మేర విక్రయాలు జరిగాయి. దేశంలోని ప్రధాన మార్కెట్లలో ఈ సెగ్మెంట్‌లో మొత్తం రూ. 1.15 లక్షల కోట్ల అమ్మకాలు నమోదు కాగా, అందులో దాదాపు 69 శాతం వాటా ఈ మూడు నగరాలదే కావడం గమనార్హం. ఈ జాబితాలో హైదరాబాద్ నగరం నాలుగో స్థానంలో నిలిచి తన సత్తా చాటింది. హైదరాబాద్‌లో రూ. 18,948 కోట్ల విలువైన 6,424 యూనిట్లు అమ్ముడైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పుణే, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా నగరాలు ఈ జాబితాలో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. భారతీయులలో ఖరీదైన, విలాసవంతమైన ఇళ్లను కొనుగోలు చేసే ధోరణి (ప్రీమియమైజేషన్) క్రమంగా పెరుగుతోందని ఈ నివేదికలు విశ్లేషిస్తున్నాయి. పెరిగిన ఆదాయాలు, విశాలమైన ఇళ్ల ఆవశ్యకత, ప్రధాన ప్రాంతాల్లో నివసించాలనే ఆకాంక్ష వంటివి ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అమ్మకాల విలువలో బెంగళూరు ముందున్నప్పటికీ, అమ్ముడైన యూనిట్ల సంఖ్యలో మాత్రం ఎన్‌సీఆర్ ప్రథమ

ఖరీదైన ఇళ్లలో బెంగళూరు టాప్..
హైదరాబాద్ నాలుగో ర్యాంక్

దేశంలో ఖరీదైన ఇళ్ల మార్కెట్‌లో బెంగళూరు నగరం సరికొత్త రికార్డు సృష్టించింది. 2026 ప్రథమార్ధంలో (జనవరిజూన్) రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య ధర కలిగిన నివాస గృహాల విక్రయాల్లో బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్), ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లను సైతం బెంగళూరు అధిగమించింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ 'క్రె మ్యాట్రిక్స్' తన తాజా నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. నివేదిక ప్రకారం, ఈ ఆరు నెలల కాలంలో బెంగళూరులో రూ. 31,216 కోట్ల విలువైన 11,556 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఇదే సమయంలో ఎన్‌సీఆర్‌లో రూ. 27,125 కోట్లు, ముంబైలో రూ. 21,952 కోట్ల మేర విక్రయాలు జరిగాయి. దేశంలోని ప్రధాన మార్కెట్లలో ఈ సెగ్మెంట్‌లో మొత్తం రూ. 1.15 లక్షల కోట్ల అమ్మకాలు నమోదు కాగా, అందులో దాదాపు 69 శాతం వాటా ఈ మూడు నగరాలదే కావడం గమనార్హం. ఈ జాబితాలో హైదరాబాద్ నగరం నాలుగో స్థానంలో నిలిచి తన సత్తా చాటింది. హైదరాబాద్‌లో రూ. 18,948 కోట్ల విలువైన 6,424 యూనిట్లు అమ్ముడైనట్లు గణాంకాలు



స్పష్టం చేస్తున్నాయి. పుణే, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా నగరాలు ఈ జాబితాలో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. భారతీయులలో ఖరీదైన, విలాసవంతమైన ఇళ్లను కొనుగోలు చేసే ధోరణి (ప్రీమియమైజేషన్) క్రమంగా పెరుగుతోందని ఈ నివేదికలు విశ్లేషిస్తున్నాయి. పెరిగిన ఆదాయాలు, విశాలమైన ఇళ్ల ఆవశ్యకత, ప్రధాన ప్రాంతాల్లో నివసించాలనే ఆకాంక్ష వంటివి ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అమ్మకాల విలువలో బెంగళూరు ముందున్నప్పటికీ, అమ్ముడైన యూనిట్ల సంఖ్యలో మాత్రం ఎన్‌సీఆర్ ప్రథమ స్థానంలో ఉందని మరో సంస్థ 'నైట్ ఫ్రాంక్' పేర్కొంది.

ఐఐటీల్లో పెరుగుతున్న మరణాలు.. పదేళ్లలో డబుల్

ఐఐటీ.. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఒకటి. ఇక్కడ సీటు కోసం విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడతారు. కానీ అదే క్యాంపస్‌లలో విద్యార్థుల ఆత్మహత్యలు, అసహజ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2006 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ఐఐటీల్లో 171 మంది విద్యార్థులు ఆత్మహత్యలు లేదా అసహజ మరణాలకు గురైనట్లు ఓ లెక్క వెల్లడించింది. 2006 నుంచి 2015 వరకు 51 మరణాలు నమోదయ్యాయి. 2016 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ఈ సంఖ్య 120కి చేరింది. ఈ వివరాలను ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్ సింగ్ ఆర్టీఐ సమాధానాలు, మీడియా కథనాల ఆధారంగా సేకరించారు. క్యాంపస్‌ల వారీగా చూస్తే ఐఐటీ ఖరగ్‌పూర్‌లో అత్యధికంగా 29 మరణాలు నమోదయ్యాయి. తర్వాత ఐఐటీ మద్రాస్‌లో 26, ఐఐటీ కాన్పూర్‌లో 21 ఉన్నాయి. ఐఐటీ ఢిల్లీలో 17, ఐఐటీ బాంబే, ఐఐటీ గువాహటిలో 14 చొప్పున నమోదయ్యాయి. ఇటీవలి ఐదేళ్లలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా కనిపిస్తోంది. 2021 సెప్టెంబర్ నుంచి 2026 సెప్టెంబర్ వరకు 74 మంది ఐఐటీ విద్యార్థులు ఆత్మహత్యలు లేదా అసహజ మరణాలకు గురైనట్లు లెక్కలు చెబుతున్నాయి. 2022, 2023, 2024లో 14 చొప్పున మరణాలు నమోదయ్యాయి. 2025లో 16కి పెరిగాయి. 2026 సెప్టెంబర్ 18 నాటికే 13 మంది మృతి చెందారు. ఈ లెక్కలు మరణాలకు కారణాలను మాత్రం చెప్పడం లేదు. ఒక్కో ఘటన వెనుక వ్యక్తిగత, చదువు, ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఉండొచ్చు. అయినా ఇటీవలి కాలంలో మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం ఐఐటీల్లో విద్యార్థుల సంక్షేమంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది.

భారత్ భయంతో దావూద్‌కు ఐఎస్ఐ కొత్త రక్షణ

అంతర్జాతీయ ఉగ్రవాది, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం విషయంలో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. అతడిని ఉపయోగించుకోవడం కంటే, అతడి భద్రతకే ఇప్పుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే దావూద్ నివాసాన్ని కరాచీ పోర్టుకు సమీపంలోని ఒక సురక్షిత ప్రాంతానికి మార్చినట్లు సమాచారం. భవిష్యత్తులో భారత్ ఏదైనా ఆపరేషన్ చేపడితే, అక్కడి నుంచి సులభంగా తప్పించుకునేందుకే ఈ ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది మేలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత దావూద్ భద్రత విషయంలో ఐఎస్ఐ మరింత అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ దావూద్ భారత ఆపరేషన్‌లో మరణిస్తే, ఇన్నాళ్లూ తమ దేశంలో లేడని చెబుతున్న పాకిస్థాన్ వాదన అబద్ధమని ప్రపంచానికి తెలిసిపోతుందనే భయంతో ఐఎస్ఐ ఈ చర్యలు చేపడుతోంది. దావూద్ అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ప్రస్తుతం కరాచీలోనే ఉన్నట్లు నిఘా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఐఎస్ఐకి దావూద్ వ్యవహారం కత్తి మీద సాములా మారింది. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు నిధులు సమకూర్చడానికి దావూద్ నడిపే మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పైనే ఐఎస్ఐ ఆధారపడింది. అయితే, ప్రస్తుతం డ్రగ్స్ వ్యాపారాన్ని విస్తరించడం కంటే దావూద్ ఆరోగ్యం, భద్రతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటం గమనార్హం. దీంతో ఉగ్రసంస్థలకు నిధుల సేకరణపై ప్రభావం పడుతోంది. మరోవైపు, డీకంపెనీలో అంతర్గత సమస్యలు కూడా తలెత్తాయి. దావూద్ అనారోగ్యంతో ఉండటంతో తదుపరి నాయకత్వం కోసం అతడి సోదరుడు అనీస్ ఇబ్రహీం, నమ్మినబంటు ఛోటా షకీల్ మధ్య వారసత్వ పోరు మొదలైంది. ఇదే సమయంలో భారత ప్రభుత్వం డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడం, దావూద్ ముఖ్య అనుచరుడు సలీం డోలాను అరెస్ట్ చేయడంతో డీకంపెనీ కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఈ పరిణామాలన్నీ ఐఎస్ఐకి తలనొప్పిగా మారాయి. ఒకవైపు ఎఫ్ఏటీఎఫ్ నిఘా, మరోవైపు డీకంపెనీ బలహీనపడటం పాక్‌కు ఇబ్బందికరంగా మారింది. దావూద్ నెట్‌వర్క్ బలహీనపడటం భారత భద్రతా సంస్థలకు సానుకూల అంశమని, దేశంలో మాదకద్రవ్యాల సమస్యను తగ్గించడానికి ఇది దోహదపడుతుందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

విశ్వసిత్ భారత్: మోదీ

స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రకృతిని దెబ్బతీయకుండా సమాజం పురోగమించేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తుచేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు. పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైకాపా నేతలు

అమరావతి: వైకాపా నుంచి పలువురు ముఖ్య నేతలు జనసేన పార్టీలో చేరారు. తుని నియోజకవర్గానికి చెందిన వైకాపా నేత యనమల కృష్ణుడు, హిందూపురం నియోజకవర్గం నుంచి నవీన్ నిశ్చల్.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకొన్నారు. వీరితో పాటు.. ఏలూరు డీసీసీబీ మాజీ ఛైర్మన్ పీవీఎల్ఎన్ నరసింహరాజు, వైకాపా కందుకూరు, సర్వేపల్లి, కనిగిరి నియోజకవర్గాల పరిశీలకుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు అయితాబత్తుల సుభాషిణి, తుని వైకాపా నాయకుడు పొలినాటి శేషగిరిరావు, తణుకు వైకాపా నాయకుడు దిరిశాల కృష్ణ శ్రీనివాస్, శ్రీకాళహస్తికి చెందిన వైకాపా నేత సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరి, ముమ్మడివరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ కుడిపూడి శివన్నారాయణ నరసరావుపేట నుంచి ఏలూరి ప్రసాద్ జనసేనలో చేరారు. వారందరికీ పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందరినీ కలుపుకొని వెళ్లి పార్టీ ఉన్నతి కోసం పని చేయాలని పవన్ సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిబద్ధత, సంస్కరణలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

మేనేజింగ్ కమిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పూర్తి

*** ఎన్నికల అధికారి కిరణ్ ప్రకాష్**

*** రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఎన్నికలకు 17 నామినేషన్లు**

జనగామ,ప్రజాస్ఫూర్తి : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా శాఖ మేనే జింగ్ కమిటీ ఎన్నికల నామినేషన్ల స్వీక రణ ప్రక్రియ పూర్తయినట్లు ఎన్నికల అధికారి, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓ ఎస్. కిరణ్ ప్రకాష్ గురువారం తెలిపారు.మొ త్తం 17 మంది అభ్యర్థులు మేనేజింగ్ క మిటీ ఎన్నికల కోసం నామినేషన్లు దాఖ లు చేసినట్లు పేర్కొన్నారు.నామినేషన్లు దాఖలు చేసిన వారిలో గాదె కేథరిన్, డా డి.లవకుమార్ రెడ్డి, కృష్ణ జీవన్ బ జాజ్, పి.శ్రీనివాస్, పి.ప్రభాకర్, కన్నా పరశరాములు,డా.పి.సత్యం, డి.శేఖర్, పప్పు వెంకట్‌రెడ్డి, ఎం.ఆంజనేయులు, ఏ.ప్రభాకర్‌రెడ్డి, బి.రజిని, వి.నర్సింహా రెడ్డి ,సి.హెచ్ సురేందర్‌రెడ్డి, జె.రమేష్, ఏ.హేమంత రాజు, ఎస్.శివరాజ్ యాదవ్ ఉన్నారు.

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా సురిగి రమేష్ గౌడ్



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : గౌడ సంఘ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురికి రమేష్ గౌడ్ అన్నారు.గురువారం హైదరాబాదులోని ఫిలింనగర్ ఆఫీసులో నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సురిగి రమేష్ గౌడ్‌ను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు రామచంద్రయ్య గౌడ్ కి, రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌడ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్ తంతనపల్లిశంకర్, పెద్ది వెంకటయ్య సురిగి సైదులు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు బీజేపీ నాయకుల నివాళి



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ మేడ్చల్ అధ్యక్షురాలు జె. శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని వాజ్‌పేయి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతే నిజమైన జాతి నిర్మాణమని విశ్వసించిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, తన సిద్ధాంతాల కోసం కృషి చేశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పి. ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగం అర్జున్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, వంశీ వంజరి, మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హేమలత రెడ్డి, బచ్చు కృష్ణప్రియ, అనిత, సీనియర్ నాయకులు సత్యనారాయణ, మోహన్‌రావు, ఉపేందర్ గుప్తా, జాకట బాబు రాజు, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీ రోడ్డులో కుప్పకూలిన డ్రైయినేజీ ఫుట్‌పాత్



ప్రజాస్ఫూర్తి,కొత్తగూడెం:పట్టణంలోని ఎంజీ రోడ్డులో డ్రైయినేజీపై నిర్మించిన ఫుట్‌పాత్ ఒక్కసారిగా కుప్పకూలింది. రూ పా బేకరీ సమీపంలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో ఫుట్‌పాత్‌పై నడుస్తున్న పలువురు పాదచారులు డ్రైనేజీలో పడిపోగా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఫుట్‌పాత్ శిథిలావస్థకు చేరినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం పనుల కారణంగానే ఫుట్‌పాత్ కూలిపోయిందని వారు ఆరోపిస్తున్నారు. ఎంజీ రోడ్డులో పాదచారుల రద్దీ అధికంగా ఉంటుందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఎక్కువగా ఫుట్‌పాత్‌ను వినియోగిస్తుంటారని వ్యాపారులు తెలిపారు. ప్రమాదకరంగా మారిన ప్రాంతంలో వెంటనే మరమ్మతులు చేపట్టి భద్రతా చర్యలు తీసుకోకపోతే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఘటనాస్థలిని పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న ఫుట్‌పాత్‌ను తక్షణమే పునరుద్ధరించాలని, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తరతరాలకు స్ఫూర్తివందేమాతరం కీర్తి

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: భారత స్వాతంత్ర సంగ్రామంలో దేశభక్తులకు స్ఫూర్తిని, ప్రేరణను రగిలించి, ప్రధాన రణనినాదంగా, వందేమాతర గేయం బంకించంద్ర చటర్జీ చే రచించబడి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులను దేశభక్తిని,జాతీయ సమైక్యతను పెంపొందించాలని సద్దుదేశంతో దేశవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో విడివిడిగా 1500 మంది విద్యార్థులతో నమామి భారతం వందేమాతర సామూహిక గానం కార్యక్రమాన్ని చందన కళాశాలలో,శ్రీ సరస్వతీ విద్యా నిలయంలో,సిటీ టాలెంట్ స్కూల్లో నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహకులుగా ఆయా విద్యాలయాలలో నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, గట్ల సోమయ్య, కే మధుసూదన్ రెడ్డి, యానాల వెంకటరెడ్డి, దశరథ, కుమారస్వామి, కవిత తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి 'వికసిత్ గ్రామ పంచాయతీ' ప్రణాళిక

*** జిల్లా కలె క్టర్ సందీప్ కుమార్ ఝా**

*** నీటి సంరక్షణ, వర్షా భావ నివారణ పనులకు అధిక ప్రాధాన్యత**



జనగామ, ప్రజాస్ఫూర్తి : గ్రామాల అవస రాలను గుర్తించి సమగ్ర అభివృద్ధి పను లను ప్రణాళికాబద్ధంగా అమలు చేయా లని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూ చించారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో బచ్చన్నపేట, తరిగొప్పుల, నర్మెట్ట, జనగామ మండలాల సర్పంచు లు, పంచాయతీ కార్యదర్శులకు 'వికసి త్ గ్రామ పంచాయతీ' ప్రణాళిక తయా రీ, అమలుపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున నీటి సంర క్షణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పునరుద్ధరణ,చెక్‌డ్యాంలు,రీచార్జ్ పిట్లు,డ్రిప్,స్ప్రింక్లర్ ఇరిగేషన్ వంటి పనుల కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ జలసిరి పనులను సమర్థం గా అమలు చేయాలని తెలిపారు.గ్రామీ ణ రహదారులు,డ్రైనేజీలు,కల్వర్టులు,పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు,క్రీడా మైదానాలు,రైతు వేదికలు, వైకుంఠ ధా మాలు, పారిశుద్ధ్య మౌలిక వసతులు, రీసైక్లింగ్, బయోగ్యాస్ ప్లాంట్లు, సోలార్ లైట్లు, మొక్కల పెంపకం తదితర అభి వృద్ధి పనులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా చేపట్టవచ్చన్నారు.వీబీజీ రామ్‌జీ పథకం కింద 125 రోజుల ఉ పాధి పనులను సమర్థంగా అమలు చే స్తూ కూలీలకు పనులు కల్పించాలని క లెక్టర్ సూచించారు. వివిధ శాఖల అధి కారులు సర్పంచులు, పంచాయతీ కా ర్యదర్శులతో సమన్వయం చేసుకుని గ్రామాల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించా లని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్ డీఓ భాస్కర్,అదనపు డీఆర్‌డీఓ సూరి,జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సో నీ, డీపీఓ వెంకట్‌రెడ్డి, మత్స్యశాఖ అధి కారి రాణా ప్రతాప్, డీపీహెచ్‌ఓ మురళీ ధర్‌రావు,ఈఈ పీఆర్ రవీందర్,మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీకాంత్, డీహెచ్‌ఎస్‌ఓ నర్సయ్యతో పాటు ఎంపీడీఓలు, ఎంపీ ఓలు,ఏపీఓలు,సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో సైబరాబాద్ సీపీ డా. యం. రమేష్ పర్యవేక్షణ..!

*** నిమజ్జనం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి**





హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి :గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా,సురక్షితంగా జరిగేలా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.యం.రమేష్ గురువారం స్వయంగా పరిశీలించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.నార్సింగి నెట్టంపూర్ చెరువు, కోకాపేట చెరువు, అమీన్‌పూర్ పరిధిలోని రాయసముద్రం లేక్, సాకి చెరువు, పటాన్‌చెరు, చందానగర్‌లోని గంగారం చెరువుతో పాటు నార్సింగి, పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ల పరిధి లోని నిమజ్జన ప్రాంతాలను సీపీ సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అం తరా యం క లగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు..పోలీసులతో పాటు విద్యుత్, రెవెన్యూ, వైద్య, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జనం పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సీపీ అధికారులను ఆదేశించారు...

అధికారులు సమన్వయంతో బాధ్యతలు నిర్వర్తించాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర గృహ నిర్మాణం,రెవెన్యూ,సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి శనివారం జిల్లాలో పర్యటించ నున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పక డ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆ దేశించారు. శుక్రవారం సమీకృత కలెక్ట రేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అ దనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలి సి సన్నాహక సమావేశం నిర్వహించా రు. మంత్రి పర్యటనలో మున్సిపాలిటీకి చెందిన 16 నూతన చెత్త సేకరణ ఆటో లను ప్రారంభించడంతో పాటు డంపింగ్ యార్డ్ షెడ్,ఎస్‌టీపీ,తహసీల్దార్ కార్యా లయ నూతన భవనాలకు శంకుస్థాపన లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.1 74 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గృహ ప్రవే శం, 500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ,ప్రజా సమావేశం నిర్వ హించనున్నట్లు వెల్లడించారు. మున్సిప ల్ కార్యాలయం,ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్ లో వేదిక, పందిళ్లు, సౌండ్ సిస్టమ్, ఎల్ ఈడీ వీడియో వాల్స్, విద్యుత్, తాగు నీరు, పారిశుద్ధ్యం, వైద్యం,అగ్నిమాపక, పార్కింగ్, బారికేడింగ్, మీడియా ఎన్‌క్లో జర్, హెల్ప్‌డెస్క్ తదితర ఏర్పాట్లను ని ర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదే శించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కు మండలాల వారీగా సీటింగ్ బ్లాకులు, కౌంటర్లు ఏర్పాటు చేసి,టోకెన్ల ఆధారం గా క్రమబద్ధంగా కార్యక్రమానికి తరలిం చాలని సూచించారు.భద్రతా చర్యలను కట్టుదిట్టంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశిం చారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు ప్ర త్యేక డైవర్షన్లు, వీఐపీలు, అధికారులు, మీడియా, ప్రజలకు వేర్వేరు పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేస్తామని తెలిపా రు. సభా ప్రాంగణంలో ప్రవేశ, నిష్క్రమ ణ మార్గాలను గుర్తించి,జనసందోహ ని యంత్రణకు తగినంత పోలీసు సిబ్బం దిని మోహరిస్తామని పేర్కొన్నారు. స మావేశంలో ఆర్డీఓ గోపీరాం,ఏసీపీ భీమ్ శర్మ, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కమర్షియల్ గెస్ట్‌హౌస్‌కు రెసిడెన్షియల్ ట్యాక్స్!

*** ఒకే భవనానికి రెండు రికార్డులు.. ట్రేడ్ లైసెన్స్‌లో కమర్షియల్.. ఆస్తిపన్ను రికార్డులో రెసిడెన్షియల్**

మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): ఎల్లంపేట మున్సిపాలిటీలో అధికారిక రికార్డుల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకే భవనానికి సంబంధించి మున్సిపాలిటీ రికార్డుల్లో పరస్పర విరుద్ధమైన వివరాలు నమోదై ఉండటం చర్చనీయాంశంగా మారింది. రావల్కోల్ ప్రాంతంలోని హౌస్ నంబర్ 4132/20/3కు సంబంధించి 'ప్రణయ్ సీరినే' సంస్థకు కమర్షియల్ గెస్ట్‌హౌస్ కేటగిరీలో ట్రేడ్ లైసెన్స్ జారీ చేసినట్లు సంబంధిత రికార్డులు సూచిస్తున్నాయి. భవన విస్తీర్ణం 2,160 చదరపు అడుగులుగా, దరఖాస్తుదారు/యజమానిగా గూడూరు గిరిధర్‌రెడ్డి పేరు నమోదై ఉంది. అయితే అదే ఆస్తికి సంబంధించిన పీటీఐఎన్ 1325501701 ప్రాపర్టీ ట్యాక్స్ రికార్డులో వినియోగ రకం 'రెసిడెన్షియల్'గా నమోదై ఉంది.

*** ట్రేడ్ లైసెన్స్‌లో కమర్షియల్.. ట్యాక్స్‌లో రెసిడెన్షియల్!**

వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే గెస్ట్‌హౌస్‌గా ట్రేడ్ లైసెన్స్ జారీ చేసినప్పుడు అదే ఆస్తిని ఆస్తిపన్ను రికార్డులో నివాస భవనంగా ఎలా నమోదు చేశారు? ట్రేడ్ లైసెన్స్ జారీ సమయంలో ఆస్తిపన్ను వివరాలను అధికారులు పరిశీలించారా? పరిశీలించి ఉంటే రికార్డుల మధ్య ఉన్న ఈ వ్యత్యాసం ఎందుకు కొనసాగుతోంది? అన్నప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆస్తి వాస్తవ వినియోగానికి, పన్ను రికార్డులో నమోదైన వినియోగానికి తేడా ఉంటే పన్ను లెక్కింపుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ఆస్తికి ఏ కేటగిరీ ప్రకారం ఆస్తిపన్ను విధిస్తున్నారు? వాణిజ్య వినియోగానికి వర్తించే పన్ను, ప్రస్తుతం వసూలవుతున్న పన్ను మధ్య తేడా ఎంత? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

*** రికార్డుల మధ్య వ్యత్యాసం ఎందుకు?**

ట్రేడ్ లైసెన్స్ జారీ చేసే విభాగం, ఆస్తిపన్ను నిర్వహించే విభాగం ఒకే మున్సిపాలిటీలో పనిచేస్తున్నప్పుడు ఒకే ఆస్తికి సంబంధించి భిన్న వివరాలు ఎలా కొనసాగుతున్నాయన్నది ప్రశ్నగా మారింది. ట్రేడ్ లైసెన్స్ జారీ చేసిన అనంతరం ఆస్తిపన్ను రికార్డులో వినియోగ రకాన్ని ఎందుకు పరిశీలించలేదు? రికార్డుల మధ్య సమన్వయం చేసే వ్యవస్థ లేదా? అన్న అంశాలపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. రెండు రికార్డులను సమీక్షించి, వాస్తవ వినియోగానికి అనుగుణంగా పన్ను విధిస్తున్నారా లేదా అన్నది తేల్చాల్సి ఉంది.



*** ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణం ఉందన్న ఆరోపణలు**

ఇదిలా ఉండగా, సదరు నిర్మాణం చెరువు కు సంబంధించిన ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా లేదా అన్నది ఇరిగేషన్ శాఖ అధికారుల అధికారిక రికార్డులు, హద్దుల ఆధారంగా స్పష్టం కావాల్సి ఉంది. ఒకవేళ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు నిర్ధారణ అయితే గతంలో ఇరిగేషన్ అధికారులు ఈ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? నోటీసులు జారీ చేశారా? క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం కూడా నిర్మాణంపై ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలన లేదా చర్యలు చేపట్టనున్నారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.మొత్తంగా ఒకే ఆస్తికి సంబంధించి ట్రేడ్ లైసెన్స్, ఆస్తిపన్ను రికార్డుల్లో నమోదైన వివరాలతో పాటు ఎఫ్‌టీఎల్ ఆరోపణలపై సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. గతంలో తీసుకున్న చర్యలు, ప్రస్తుతం తీసుకోబోయే చర్యలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబం ధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా స్ రెడ్డి ఈ నెల 26న చేపట్టనున్న జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం, బస్టాండ్ ఎ దురుగా ఉన్న ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్‌లో చేపడుతున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ శుక్ర వారం పరిశీలించారు. మున్సిపల్ కార్యా లయంలో పైలాన్ల ఏర్పాటు, ఆటో పంపి ణీ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్ల ను పూర్తి చేయాలని సూచించారు. ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్‌ను పూర్తిగా శుభ్రపరి చి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా తాగునీరు, కుర్చీలు, బారికేడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదే శించారు. జిల్లాలోని 12 మండలాలకు 12 ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయా లని తెలిపారు. ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఎలాంటి లోపాలు లేకుం డా ఏర్పాట్లు పూర్తి చేసి మంత్రి పర్యట నను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ గోపీరాం, మున్సిపల్ కమిషనర్ రాజ శేఖర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న వార్షికోత్సవ సభకు సంబంధించిన 'చలో యాదగిరిగుట్ట' పోస్టర్‌ను శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. అర్బన్ అధ్యక్షుడు యాళ్ల సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ పైడిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ఫోరమ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే వార్షికోత్సవ సభలో గత తొమ్మిదేళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని సమీక్షించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి ఉద్యమకారులతో పాటు ఫోరమ్ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై 'చలో యాదగిరిగుట్ట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పున్నం రవి, మేకల సంపత్‌కుమార్ యాదవ్, నరివేది వెంకటనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజన్న యాదవ్‌తో పాటు గుజ్జా గంగన్న, పాశం సాంబయ్య, బండారి రవి, ఎండీ అన్వర్, భీముని శరత్, కొమ్మర అశోక్, బంటు రమేష్, కృష్ణాకర్, ఊరుకొండ సుధాకర్, బాబర్ పాషా, మెట్టు ప్రభాకర్, రాజేశ్వర్‌రావు, అల్లూరి శ్రీను, గాజుల చందర్, మాధవి రంజిత్‌రెడ్డి, జనగాం సురేష్, బొమ్మేరా రాజేశ్వరి, రాతిపెల్లి శారద, లత, మర్రి రోజా, శోభ, భూలక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రికెటర్ రాజుకు గండ్ర అభినందనలు



భూపాలపల్లి,ప్రజా స్ఫూర్తి: ఢిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ దడే 6వ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన రేగొండ మండలం పెద్దంపల్లికి చెందిన పసుల రాజును భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అభినందించారు.జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. జనవరిలో జరగనున్న ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొననున్న రాజును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ స్థాయి పోటీల్లోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

ప్రజా స్ఫూర్తి, బైంసా: పదవ తరగతి బోర్డు పరీక్షలకు విద్యార్థులంతా ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికలతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం అన్నివేళల్లో నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి కల్పిస్తూ, మెరుగైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ పూర్తి సంఖ్యలో ప్రతిరోజు



పాఠశాలకు వచ్చేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న భోజనం, విద్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ, వారికి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, అన్ని వసతులు కల్పిస్తున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టుల్లో సిలబస్ ఎంతవరకు పూర్తయిందో అడిగారు. విద్యార్థులందరూ బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రతి సబ్జెక్టుకు తగిన సమయం కేటాయించి, ప్రణాళిక ప్రకారం చదివి, బోర్డు పరీక్షల్లో సత్తా చాటాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. సబ్జెక్టుల్లో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. బోర్డుపై విద్యార్థులతో గణిత సమస్యలను సాధింపజేశారు. లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి, వారికి పెన్నులను బహుమతులుగా ఇచ్చి వారిలో ఉత్సాహం నింపారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

హైవే గుంతలకు సర్పంచ్ మరమ్మతులు

*** ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు**





లింగాల ఘణపురం, ప్రజాస్ఫూర్తి: మండలంలోని నెల్లుట్ల గ్రామ పరిధిలో జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను నెల్లుట్ల సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో పూడ్చారు. రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్ననేపథ్యంలో స్పందించిన సర్పంచ్ స్వయంగా మరమ్మతు పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కొత్తకొండ గంగాధర్, కుర్రేముల ఉపేందర్, గుర్రం సందీప్, అంబల మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 4వ వార్డు, గాంధీపురంలో, నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్,గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె,నూతన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను స్వయంగా అందజేశారు.అనంతరం,చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఉచిత కుట్టు మిషన్లు, మహిళా సబ్సిడీలు, ఆర్టీసీలో,క్యాంటీన్ల నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే, డా. మురళి నాయక్ ప్రజా,మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు, సంతోషం వ్యక్తం చేస్తూ,ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మురళి నాయక్,చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ కి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,వార్డు ఆఫీసర్లు శశి కుమార్, రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



ప్రజాస్ఫూర్తి, బైంసా : నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహానికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు.అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీస్ సిబ్బంది కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్ బైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్,14 మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎంపీడీఓలు



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి : కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మను కాటారం, మల్హర్, పలిమెల, మహముత్తారం మండలాల ఎంపీడీఓలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఎంపీడీఓలతో సబ్ కలెక్టర్ చర్చించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలను అందించాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీఓలు బాబు, నిశాంత్, క్రాంతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌కు రెండు అదనపు

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు

*** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు**

*** చౌటుప్పల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్‌కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిలకు చౌటుప్పల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 200కొత్త అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుందని, యాదాద్రి భువనగిరి జిల్లాకు 7కోర్టులను కేటాయించారని తెలిపారు. అందులో చౌటుప్పల్ కోర్టుకు ప్రత్యేకంగా రెండు నూతన కోర్టులను మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తూ, ప్రజలకు న్యాయసేవలను మరింత చేరువ చేసేందుకు ఇంతటి ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, హైకోర్టు న్యాయవ్యవస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా చౌటుప్పల్ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి, చౌటుప్పల్ కోర్టుకు రెండు అదనపు కోర్టుల మంజూరుకు అంగీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంత న్యాయవాదులు, ప్రజల చిరకాల విజ్ఞప్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కోర్టుల మంజూరు కోసం నిరంతరం కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కొత్త కోర్టుల ఏర్పాటుతో కేసుల విచారణ వేగవంతం కావడమే కాకుండా, చౌటుప్పల్, పరిసర ప్రాంతాల ప్రజలకు, స్థానిక న్యాయవాదులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందన్నారు. ఈ ప్రాంత న్యాయప్రక్రియలో ఒక మైలురాయిగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో అర్ధరాత్రి చోరీ

- పురాతన విగ్రహాలు మాయం



ప్రజాస్ఫూర్తి: వనపర్తి జిల్లా, శ్రీరంగాపురం:శ్రీరంగాపురం మండల కేంద్రంలోని చారిత్రాత్మకత కలిగిన శ్రీరంగనాయకస్వామి ఆలయంలో అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి పురాతన విగ్రహాలు రాముడు, లక్ష్మణుడు, హనుమంతుడు విగ్రహాలు దొంగిలించుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు తాళాలు మొదటి ద్వారం తర్వాత రెండవ ద్వారం గ్రిల్స్ కు ఉండే తాళం విరిగి ఉండటాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం తో కలిసి సిసి టీవీ పరిశీలించి, ఆలయ పరిసరాల్లో ఆధారాలు సేకరించారు. ఈ ఘటనతో స్థానిక భక్తుల్లో ఆందోళన నెలకొంది. చరిత్ర కలిగిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో దొంగతనం జరగడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇకనుంచి అయిన ఆలయానికి గట్టి భద్రత ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీని, పోలీసులను భక్తులు కోరుతున్నారు.స్థానిక ఎస్సై హిమబిందు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో

యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

*** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సెప్టెంబర్ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్యతో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యువజన కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, నవీన్ ఆచారి, కొత్త విద్య రెడ్డి, శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ తీరుపై సీపీఎం ఆగ్రహం

*** సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్**



*మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: పట్టణ కమిటీ సమావేశం గౌని వెంకన్న అధ్యక్షతన జరిగింది.రాష్ట్ర నేత జి.నాగయ్య ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికల కమిషన్ బీజేపీకి కాపలాదారుగా మారిందని, సీఈసీ జ్ఞానేష్ కుమార్ బీజేపీ కార్యదర్శి లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.మోడీషా టార్గెట్ చేసిన ప్రతిపక్ష నేతల జాబితానేసీఈసీ అమలు చేస్తున్నారని,ఓటర్ల తొలగింపు,ఈవీఎం అనుమానాలు, షెడ్యూల్ మార్పులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓట్ చోరీ, ఎన్నికల బాండ్లు, విద్వేష ప్రసంగాలపై చర్య లేదని,జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ, కమిషన్ పై నమ్మకం పోతే ప్రజాస్వామ్యం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య,పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, సమ్మెట రాజమౌళి, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న,బానోత్ వెంకన్న, హేమా నాయక్,యమగాని వెంకన్న,మహమ్మద్ రజాక్, తోట శ్రీనివాస్,పులిగుజ్జు వెంకన్న,మందుల మహేందర్, లాలయ్య,సుధాకర్, ఉపేంద్ర,ఎర్ర శీను పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యుల సేవలు వెలకట్టలేనివి

: మొక్కల రాజశేఖర్



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : ఆయుర్వేద వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రకృతి ప్రేమికుడు,ప్రధాని నరేంద్ర మోదీచే ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ అన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో ప్రకృతి ప్రేమికుల ఆధ్వర్యంలో పలువురు ఆయుర్వేద వైద్యులను ఘనంగా సన్మానించారు. ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పరంపర వైద్య మహాసభల రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పరంపర వైద్యుడు రామంచి శ్రీనివాస్, ప్రకృతి వైద్యులు, కైరోప్రాక్టర్, ఆక్యుపంక్చర్ వైద్యులు, భద్రాద్రి జిల్లా కన్వీనర్ జి. సుగుణారావును సన్మానించి మొక్కలను బహుమతిగా అందజేశారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,బెంగళూరు 2026పురస్కారం అందుకున్న రామవరం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫాను సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర పరంపర వైద్య మహాసభల శివస్వామి చేతుల మీదుగా వైద్య అవార్డు అందుకున్నచిన్నారి,ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రాజువను కూడా సన్మానించి మొక్కను బహుమతిగా అందజేశారు. నైనిక తల్లిదండ్రులు దశరథ్ రాజువ, ఝాన్సీలను సైతం ఘనంగా సన్మానించారు. ప్రకృతి పరిరక్షణతో పాటు ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కల రాజశేఖర్ సతీమణి కల్పన, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ కోసం పోటాపోటీ.. రూ.17,016కు లడ్డూ సొంతం



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :నల్లగొండ పట్టణంలోని మారుతినగర్‌లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం భక్తుల్లో ఉత్సాహం నింపింది. వేలం పాటలో పలువురు పోటీపడగా చివరకు రూ.17,016కు లడ్డూను మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ నిడమానూరు మండల నాయకుడు లకుమాల మధుబాబు-నాగమ్మ దంపతులు దక్కించుకున్నారు. వినాయకుడి ఆశీస్సులు తమ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ లడ్డూను వేలంలో సొంతం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు దంపతులను అభినందించారు.

రాంనగర్ లో భక్తి శ్రద్ధలతో గణనాథానికి వీడ్కోలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :చుంచుపల్లి మండలంలోని రాంనగర్ లో స్థానిక యూత్, వీధి వాసుల సహకారంతో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ప్రత్యేకంగా తయారు చేసిన వాహనం ను విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించి నృత్యాలు చేస్తూ శోభాయాత్ర కొనసాగించారు.తొమ్మిది రోజులు పాటు విశేషపూజలు అందుకున్న గణనాథునికి స్థానికులు ఘనంగా వీడ్కోలు పలికారు . మహిళలు కోలాటాలు , చిన్నారుల నృత్యాలతో గణనాథుని సాగనంపారు . వీధులలో గణనాథునికి గడపగడపకు నీళ్లు పోస్తూ కొబ్బరికాయ కొడుతూ అంగరంగ వైభవంగా శోభాయాత్ర కొనసాగించారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు , స్థానిక మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

విదేశీ విద్యా విధానం అధ్యయనానికి జన్నారం మండల ఉపాధ్యాయురాలు ఎంపిక



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా అధ్యయనం కోసం ఫిన్లాండ్,ఇతర విదేశాల్లోకి ఉపాధ్యాయులను పంపుతున్న విషయం మనకు తెలిసింది. అందులో భాగంగా వియత్నాంలోని విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.అందులో భాగంగానే మంచిర్యాల జిల్లా నుండి జన్నారం మండలానికి చెందిన అక్కపల్లిగూడెం ప్రాథమిక పాఠశాలకు చెందిన అంకం కరుణ ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు అజ్మీర రమేష్, నెమలికొండ కృష్ణ, కొంతం మంజుల, గంధం శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.విజయకుమార్, మండల విద్యాధికారి బానావత్ రాజేందర్, చైర్మన్ రమాదేవి, పి ఆర్ టి ఓ అధ్యక్షుడు కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శి అనుముల రాజన్న,ఇతర ఉద్యోగులు బి.శ్రీకాంత్,నైజ,లలిత,పూజ తదితరులు ఉపాధ్యాయురాలు అంకం కరుణను అభినందించారు.

మస్కట్లో ఘనంగా వినాయక నిమజ్జనం



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: పరాయి దేశం అయినా మస్కట్ లోని ఇబ్రీ బల్దియా లో పనిచేస్తున్న తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన గల్ఫ్ కార్మికులు వినాయక చవితి రోజున అక్కడ విగ్రహాన్ని ప్రతిష్టించి 11 రోజులు పాటు పూజలు నిర్వహించి శుక్రవారం రోజున ఘనంగా నిమజ్జనం చేశారు. ప్రతిరోజు వారి పనులు ముగించుకొని వచ్చిన తర్వాత క్యాంపులో ఏర్పాటు చేసిన వినాయకునికి భక్తిశ్రద్ధలతో 11 రోజుల పాటు పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం సభ్యులు రమేష్, వినయ్, రుద్ర, గొల్లపెల్లి చంద్రమౌళిగౌడ్,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపూర్,మొర్రిగూడ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం



ప్రజాస్ఫూర్తి, జన్నారం: జన్నారం మండలంలోని కిస్టాపూర్ 1 , 2 అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. వాణి మరియు మండలంలోని మొర్రి గూడ అంగన్వాడీ కేంద్రం 2 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత ల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా సామాజిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు వాణి కవితలు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం ఎంతో కీలకమని, కావున అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ మొర్రిగూడ గ్రామాల సర్పంచులు వాసాల నరేష్, విజయ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

5 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్ష



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలోని కబ్జా కు గురైన అల్లం వారి కుంట ను రక్షించాలని కోరుతూ గ్రామనికి చెందిన పలువురు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 160, 161 లో గల 24 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురై ప్రస్తుతం రెండు ఎకరాలే మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై గతంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కబ్జా కు గురైన కుంటను నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి రిపోర్ట్ ను పై అధికారులకు పంపించామని, అయినా కూడా ఫలితం లేదని అన్నారు. కుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని కుంటను పరిరక్షించాలని లేనియెడల గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో సముద్రాల శంకర్, దాసరి తిరుపతి, ఆకుల మధు, రవి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ మృతి అత్యంత బాధాకరం

సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : హైదరాబాదులో గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల నిర్వర్తించడం కోసం వెళ్లిన కొత్తగూడెం టూ టౌన్ ఎస్ఐ కున్సోత్ వెంకన్న అక్కడ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి , విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణలో అంకితభావంతో పనిచేసే నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం చాలా బాధాకరమని , ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆయన కోరుకుంటూ ,విధి నిర్వహణలో అమరుడైన ఎస్ఐ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థిక సాయంతో పాటు ఆకుటుంబానికి అండగా నిలవడంతోపాటు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు.

క్వారీలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

*** ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా స్పందన లేదని కౌన్సిలర్ల ఆరోపణ**

మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి) : ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం, బండమాదారం రెవెన్యూ ప్రాంతాల్లో కొనసాగుతున్న ర్యాక్ సాండ్ క్రషర్, ఐజేఎం క్రషర్‌లకు సంబంధించిన క్వారీలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ రెండు క్రషర్లకు సంబంధించిన క్వారీల్లో భారీగా రాళ్ల తవ్వకాలు, పేలుళ్లు, క్రషర్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, వీటి కారణంగా స్థానిక ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ర్యాక్ సాండ్ క్రషర్, ఐజేఎం క్రషర్ క్వారీల్లో జరుగుతున్న పేలుళ్లు, తవ్వకాల కారణంగా పరిసర ప్రాంతాల్లోని పలు ఇళ్లకు పగుళ్లు ఏర్పడి, పెచ్చులు ఊడిపడుతున్నాయని తెలిపారు. క్వారీల్లో 200 నుంచి 300 అడుగుల వరకు లోతుగా తవ్వకాలు జరుగుతున్నాయని, తవ్వక ప్రాంతాల చుట్టూ తగిన రక్షణ చర్యలు లేకపోవడంతో రైతులు, పశువులు, స్థానిక ప్రజల భద్రతపై ఆందోళన నెలకొందని పేర్కొన్నారు.

*** రోడ్లు ధ్వంసం.. కాలుష్యంతో ఇబ్బందులు:**

ర్యాక్ సాండ్ క్రషర్, ఐజేఎం క్రషర్ వాహనాల రాకపోకలతో రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయని, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కౌన్సిలర్లు తెలిపారు. క్రషర్ కార్యకలాపాల కారణంగా దుమ్ము, ధూళి కాలుష్యం పెరిగి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



పేర్కొన్నారు. రెండు క్రషర్లకు సంబంధించిన క్వారీల అనుమతులు, హద్దులు, తవ్వకాల పరిమితులు, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ నిబంధనలను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై పత్రికా ప్రకటన ద్వారా తమ ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. కౌన్సిలర్లు కత్తి వరలక్ష్మి సురేందర్, దాది నర్సింహా, ఓం ప్రకాష్ గౌడ్ ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి. మండలంలోని గడ్డి పల్లి గ్రామంలోఅఖిలభారత రైతు కూలీ సంఘం(AIKMS) జాతీయ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పుల్లెల సైదులు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఈ నెల 28, 29,30 తేదీలలో అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలు నిర్వహించుకుంటుందని అన్నారు. ఈ మహాసభల్లో మొదటిరోజైన 28వ,తేదీన పెద్ద ఎత్తున రైతు కూలీలతో ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ ఉంటుందని, ఈ సభలో జాతీయ నాయకుల ప్రసంగాలు కళాకారుల కళారూపాలు ఉంటాయని అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ మహాసభల్లో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పాలకవర్గాలు ముఖ్యంగా కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక అనేక అంశాలను చర్చించుకుని వాటిపై ఉద్యమాలను చేసేందుకు రైతులను వ్యవసాయ కూలీలను సామాన్యప్రజలను సంఘటిత పరిచే కర్తవ్యాలను నిర్దేశించుకుని, గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు రైతాంగ పోరాట రూపాలను నిర్దేశించుకొనుటకు ఈ మహాసభలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రేగట్టి అరవింద్ ,శివ కృష్ణ, వెంకట రాములు, నర్సింగ్ నాగమణి సరిత కానుగు సాయిలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి : సిపిఎం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ జనరల్ బాడీ దోస పార్టీ సుధాకర్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్నిదేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వకుండా వృత్తిదారుల పెన్షన్ లే ఇవ్వడం మూలాన అర్హులైన వారందరూ ఇబ్బందులు పడుతున్నారని ఇందిరమ్మ ఇండ్లు ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు మండలంలో చాలా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రద్రోహం చేస్తున్నారని అన్నారు వెంటనే అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఎండుమిర్చి 250 నుంచి 300 రూపాయల వరకు అమ్ముతున్నారని ఉల్లిగడ్డ 90 రూపాయల నుంచి 70 రూపాయల వరకు చింతపండు కందిపప్పు అన్ని వస్తువులకి ఈ ప్రయత్నంలో రేట్లు పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయని అన్నారు. అధికారులు నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణ పట్టిక శాపల వద్ద ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేసి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, గంట వెంకటేశ్వర్లు,రాచమల్ల నరసయ్య, అంజయ్య, సుధాకర్, వార్డు నెంబర్ శ్రీకాంత్,గోపయ్య,సుధాకర్,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

వలిగొండలో బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా!



వలిగొండ, ప్రజాస్ఫూర్తి:మండల కేంద్రంలో పలు బేకరీల్లో హోటల్ లోఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్ శివ శంకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బేకరీల్లో ఆహార పదార్థాల నాణ్యత, తయారీ విధానం, పరిశుభ్రత, నిల్వ పరిస్థితులను పరిశీలించారు.ఆహార పదార్థాల తయారీలో నిబంధనలు పాటిస్తున్నారా? పరిశుభ్రత ప్రమాణాలు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై అధికారులు తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా కేకులలో తయారీ తేదీలు లేకుండానే అడ్డగోలుగా తయారు చేస్తున్నారని డేట్ లేకుండా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు అంతేగాక ఫ్రిడ్జ్ లలో స్టోర్ చేయడం ద్వారా పాయిజన్ అవుతాయని పూర్తిగా పడేయాలని అన్నారు కేకులు స్వీట్స్ తయారీ చేయడంలో శుభ్రత చాలా అవసరమని నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యంతో ఎవరుచెలగాటం ఆడినచర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డిస్పష్టం చేశారు అదేవిధంగా పాడైపోయిన నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సీజ్ చేసి గ్రామపంచాయతీ సిబ్బందిని పిలిపించి వాటిని ధ్వంసం చేశారు ఇకపై నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారి హెచ్చరించారు షాపు పరిశుభ్రంగా చేసే వరకు షాపును మూసివేయాలని షాపు యజమానికి నోటీసులు ఇచ్చారు నిబంధనలకు విరుద్ధంగా షాపు తెరిచినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యం

*** కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి: వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ, గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 1 వరకు వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007పై ప్రజలు, కుటుంబ సభ్యులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులను పరిరక్షిస్తూ వారికి అవసరమైన సహాయం, భద్రత, సంక్షేమ సేవలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. వారోత్సవాల్లో భాగంగా వయోవృద్ధుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సంక్షేమ శాఖ జూనియర్ అసిస్టెంట్ అర్జున్, డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కొలగూరి సంజీవరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకల పంపిణీ



ప్రజాస్ఫూర్తి , జన్నారం: జన్నారం మండలం కిస్టాపూర్ అంగన్వాడి విద్యార్థులకు పీసీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అక్షరాభ్యాసం నిర్వహించి 50 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునే దయాగుణం కలిగిన మాదాడి పూర్ణచందర్రావు పేరిట పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని,ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడం కోసమే పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.వాణి, అంగన్వాడీ టీచర్ స్వరూప, కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, సాయి కిరణ్, ఇప్ప మహేష్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో ఆటపాటలతో పాటు _ ప్రీ స్కూల్ విద్య

*** అంగన్వాడి సూపర్వైజర్ పోటు వసంతలక్ష్మి**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో పాటు ప్రీ స్కూల్ విద్యను కూడా నేర్పుతున్నామని, అర్హులైన లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ పి. వసంతలక్ష్మి లబ్ధిదారులను కోరారు. పోషణ మాసంలో భాగంగా గరిడేపల్లి మండలంలోని గానుగబండ, కొండయిగూడెం,అంగన్వాడి కేంద్రంల లోపోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆటలు ఆడుకోవటానికి, స్థానికంగా దొరికే బొమ్మలతో పాటు,స్వదేశీ బొమ్మల తయారీ ఎలా చేయాలో చేసి చూపించారు.మరియు పోషకాహారం లభించటానికి సంబందించి సలహాలు సూచనలు చేశారు. స్థానికంగా మనం స్వంతంగా చేసుకొనే స్వయంపాక వంటల వలన పౌష్టికాహారం లభిస్తుందని, పల్లి పట్టి,నువ్వుల ఉండలు,మునగాకు పకోడీ, పాలకూర పకోడీ,తదితర పంటకాలను తక్కువ ఖర్చుతో చేసుకొని ఎక్కువ పోషకాహారం పొందవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ,అమరారపు సత్యవతి, జంగం అనిత, ఆయా గోవిందమ్మ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లల పాఠశాలను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని దివ్యాంగ పిల్లల పాఠశాలను శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పిల్లల స్థితిగతులు, విద్యాబోధన, వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.పిల్లల సంక్షేమానికి సంబంధించి ఏదైనా సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం పిల్లలకు బధిరుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో సరదాగా మాట్లాడి కొంత సమయం గడిపారు. పిల్లలకు చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేశారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు రాజయ్య, రజిత,మెడికల్ ఆఫీసర్ రుచిత, ఏఎన్ఎం స్వప్న, న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ రఘురాం, సిబ్బంది అంబాల దేవేందర్, గోపాల్, రమేష్, రాజకుమార్ పాల్గొన్నారు.

దేశం లో ఉన్న ప్రతి ఒక్కరు వందేమాతరం పాడాల్సిందే

*** ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



ప్రజాస్ఫూర్తి, భైంసా:దేశం లో ఉన్న ప్రతి ఒక్కరు వందేమాతరం పాడాల్సిందేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.. శుక్రవారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో విద్యభారతి, అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూఢీల్లీ ఆధ్వర్యంలో, నమామి భారతం పేరిట వందేమాతరం సాముహిక గానం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అయన మాట్లాడారు. వందేమాతరం పాడని వారు దేశ ద్రోహులే అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా ఇందూర్ విభాగ్ ప్రచారక్ నర్ర వెంకట శివ కుమార్ హాజరయ్యారు.. ఆయా పాఠశాల విద్యార్థులు పెద్ద మొత్తం లో హాజరయ్యారు.కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తుమ్మెల దత్తాత్రి,వివిధ విభాగాల ప్రముఖులు సరికొండ దామోదర్, కృష్ణ దాస్, గంగాధర్ గౌడ్, శ్రీధర్, పురస్తు గోపాల్ కిషన్, పెండపు కాశీనాథ్ కౌన్సిలర్ లు ప్రజా ప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

కుబీర్ గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీ. విఠల్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ. విఠల్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో నిర్మల్ జిల్లా డీసీసీ కార్యదర్శి సూది రాజన్న,రూ.55 వేలతో లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

న్యూ వెల్మల్‌లో 80 శాతం సర్వే పూర్తి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాస్ఫూర్తి, భైంసా: భూముల రీ సర్వే ద్వారా ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.శుక్రవారం సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియపై గ్రామస్తులు, రైతులతో గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రీ సర్వే పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియతో భూముల హద్దులు, హక్కులకు సంబంధించి నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. న్యూ వెల్మల్ గ్రామంలో ఇప్పటికే 80 శాతం రీ సర్వే పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని సూచించారు. రీ సర్వేకు రైతులు అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ,గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలకు రీ సర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే పూర్తయ్యే వరకు అధికారులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ చర్యలు చేపట్టిన కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ సంతోష్, సర్పంచ్ సాగర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాండవుల గుట్ట వద్ద పర్యాటక దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



రేగొండ, (ప్రజాస్ఫూర్తి) :పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రేగొండ మండలం పాండవుల గుట్ట వద్ద నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణం, సందర్శకులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆమె పరిశీలించారు. పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని, శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి రఘు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువు శక్తివంతమైంది



*** చదువుకున్న పాఠశాలకు చేయూత..**

ప్రజాస్ఫూర్తి,నల్లగొండ: తాను చదువుకున్న రామగిరి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని పూర్వ విద్యార్థిగా తన బాధ్యతగా భావిస్తున్నానని రవిప్రసాద్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే తన సొంత నిధులతో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను పునర్ నిర్మించి పాఠశాల కు టాయిలెట్లు బాత్రూంలు నిర్మించారు.అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వైఆర్‌పీ ఫౌండేషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని రవిప్రసాద్ ప్రకటించారు. చదువు శక్తివంతమైనదని, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ ఏలిశాల రవిప్రసాద్ అన్నారు. తాను చదువుకున్న నల్గొండ పట్టణంలోని రామగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పూర్వ విద్యార్థిగా ఆయన సందర్శించారు. పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారికి మరియు పాఠశాలకు అవసరమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రవిప్రసాద్ మాట్లాడుతూ, "చదువుకున్న బడిని, చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మరవకూడదు.

*** నిజమైన శ్రీమంతుడు రవిప్రసాద్**

ఈ సందర్భంగా *48 వ డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్ మాట్లాడుతూ, డబ్బున్న వారు ఎంతో మంది ఉన్నప్పటికీ, తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఖర్చు చేసే గుణం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయం చేస్తున్న రవిప్రసాద్ సేవా దృక్పథాన్ని అభినందించారు..41వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యామా కవిత దయాకర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, అడ్వకేట్ జిల్లేపల్లి రాఘవ, గుత్తా రవీందర్, గార్లపాటి పురుషోత్తం, వైఆర్‌పీ ఫౌండేషన్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధికి అందించిన సహకారానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది ఏలిశాల రవిప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

*** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలీ సంఘం డిమాండ్**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన బాపూజీ సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా కొండా లక్ష్మణ్ బాపూజీ విమానాశ్రయంగా నామకరణం చేయాలని కోరారు. ఈ నెల 27న బాపూజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు ప్రకటన చేయాలని జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలు, తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా బాపూజీ చాటిచెప్పారని ఆయన పేర్కొన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. పద్మశాలీ సమాజానికి ఆయన గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభిస్తుందని అన్నారు.ఈ మేరకు జిల్లా పద్మశాలి సంఘం నాయకులు, గౌరవ సలహాదారులు గోనె భాస్కర్, భాగవతం భిక్షపతి, నాయకులు షేర్ కుమారస్వామి, వీరస్వామి తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



*** మహిళల పేరిటే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు స్మార్ట్ కార్డులతో పారదర్శక సేవలు**

*** మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడంతో పాటు మహి ళలను ఆర్థికంగా స్వావలంబన చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం పెద్దాపూర్ రైతువేదికలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి పాల్గొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 15 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు సీతక్క తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ, ఆదాయ ధ్రువీకరణ తదితర అవసరాలకు ఉపయోగపడే కీలక అధికారిక పత్రమని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్లు వివరించారు. రానున్న 10 నుంచి 15 రోజుల్లో కొత్త సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి, వ్యాపారాల కోసం వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంఘాల ద్వారా రూ.లక్ష వరకు రుణం అందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా, సురక్షితంగా నిత్యావసర సరుకులు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో 1,39,530 స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 3,95,962 మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్, బావుసింగ్‌పల్లి, మూలపల్లి, లంబాడితండ, సుబ్బక్కపల్లి గ్రామాల్లో 1,993 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.నకిలీ కార్డులు, నకిలీ ప్రతులకు అవకాశం లేకుండా స్మార్ట్ రేషన్ కార్డుల్లో తొమ్మిది రకాల భద్రతా అంశాలను పొందుపరిచినట్లు కలెక్టర్ తెలిపారు.రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్టి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పూర్తి కోటా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, పౌరసరఫరాల అధికారి కిరణ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో తరుణ్ ప్రసాద్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కు ఘన నివాళి



ప్రజా స్ఫూర్తి, భైంసా:పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు భోస్లే మోహన్‌రావు పటేల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ..భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక నాయకులలో ఒకరైన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశానికి, సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు

*** స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య**



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి: అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఅన్నారు.నవాబుపేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యానగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో గణనాథానికి వీడ్కోలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో వాటర్ ట్యాంక్ ప్రాంత యూత్ ఆధ్వర్యంలో వీధి వాసుల సహకారంతో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ప్రత్యేకంగా తయారు చేసిన వాహనం ను విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించి నృత్యాలు చేస్తూ శోభాయాత్ర కొనసాగించారు. తొమ్మిది రోజులు పాటు విశేష పూజలు అందుకున్న గణనాథునికి స్థానికులు ఘనంగా వీడ్కోలు పలికారు . మహిళలు కోలాటాలు , చిన్నారుల నృత్యాలతో గణనాథుని సాగనంపారు . వీధులలో గణనాథునికి గడపగడపకు నీళ్లు పోస్తూ కొబ్బరికాయ కొడుతూ అంగరంగ వైభవంగా శోభాయాత్ర కొనసాగించారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు , స్థానిక మహిళలు , చిన్నారులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



అందోలు, ప్రజాస్ఫూర్తి :గర్భిణీలు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఐసిడిఎస్ సిడిపిఓ మధులిక అన్నారు.అధికారులు, తొమ్మిదవ పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు,బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు మరియు బాలింతలు తమ ఆరోగ్యం, రక్తహీనత నివారణ మరియు పుట్టబోయే లేదా పాలు తాగే బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ పోషకాలు అందడం ద్వారా పుట్టబోయే బిడ్డ తోపాటు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆకుకూరలు, పండ్లలో ఉండే పీచు పదార్థం మలబద్ధకం సమస్యను నివారించడంతో పాటు కంటి చూపు, ఎముకల ఆరోగ్యానికి దోహదపడుతుందని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, సూపర్వైజర్ సంగీత, ఐకెపి ఎపిఎం దేవేందర్, శంకర్ నాయక్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

వానాకాలం ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

*** కలెక్టర్ కె.హరిత**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. అక్టోబరు 1 నుంచి జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. ఈ సీజన్‌లో సుమారు 23,900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి వ్యవసాయ విస్తరణ అధికారులు, సహకార శాఖ, ఐకేపీ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో, ప్రధాన రహదారులకు సమీపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు తాగునీరు, నీడ, వెలుతురు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. కేంద్రాల్లో తగినన్ని గోనె సంచులు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, డ్రయర్లు అందుబాటులో ఉంచాలని, ప్రతి కేంద్రంలో రెండు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, 17 శాతం లోపు తేమతో, తాలు, దుమ్ము లేకుండా ధాన్యాన్ని తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యాన్ని క్రమపద్ధతిలో కొనుగోలు చేసి, తూకం వేసిన అనంతరం కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా పౌరసరఫరాల అధికారి వాజీద్, జిల్లా సహకార అధికారి, ఐకేపీ ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలల రక్షణపై విద్యార్థినులకు న్యాయ అవగాహన



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:బాలలకు సురక్షిత బాల్యం కల్పించడం అందరి బాధ్యత అని,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి అన్నారు. గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.18 ఏళ్ల లోపు వారికి పోక్సో చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని, వేధింపులు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పాలని,బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు.వివరాలు బయట పెట్టడం, సోషల్ మీడియాలో పెట్టడం నేరమని, నేరాన్ని చూసిన వారు పోలీసులు, చైల్డ్ లైన్ కు ఫిర్యాదు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ,బాల్య వివాహాలు నేరమని, టోల్ ఫ్రీ నంబర్ 15100 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అన్నారు. అయోధ్యపురం వైద్యాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ, సోషల్ మీడియా దుర్వినియోగంతో బాలికలు సైబర్ నేరాల బారిన పడుతున్నారని, హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ డ్రైవ్ పూర్తయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సునీత,బోధనా సిబ్బంది,గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎస్ఐఆర్, రీసర్వే పనులపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి:జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం, గూడూరు మండలం, మట్టేవాడ గ్రామాలలో పర్యటించారు.చిన్న ముప్పారంలో ఎస్ఐఆర్ సవరణ, హియరింగ్స్,రీసర్వే పనులపై తహసిల్దార్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్,మార్పులు,చేర్పులు,కొత్త నమోదు కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతున్నాయని,నోటీసులు అందుకున్న వారికి 11 రకాల గుర్తింపు కార్డులతో హియరింగ్ నిర్వహించి మ్యాపింగ్ చేయాలని సూచించారు. జిల్లాలో 70 గ్రామాల్లో రీసర్వే జరుగుతోందని, ప్రభుత్వ, పట్టా భూముల సర్వేను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం,మట్టేవాడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యా బోధన,డైట్ మెనూ, యూనిఫార్మ్,టెక్స్ట్ బుక్స్ పరిశీలించి, విద్యార్థులకు యూనిఫార్మ్ లు అందజేశారు. నాణ్యమైన ఆహారం, డైట్ మెనూ పాటించాలని,వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని,డిజిటల్ తరగతులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్,ఇనుగుర్తి, గూడూరు తహసిల్దార్లు శ్రీనివాస్,నాగ భవాని,సంబంధిత అధికారులు ఉన్నారు.

మండలంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం జీళ్లచెరువు గ్రామంలోని ఊర చెరువు వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జనం ఘాట్ నందు మండలంలోని సుమారు 84 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు ఎంపీడీవో జశ్వంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జోరు వానలో కూడా అర్ధరాత్రి వరకు నిమజ్జనం ప్రక్రియ కొనసాగిందని ఆ నిమజ్జన ప్రక్రియలో భాగస్వాములైన విద్యుత్ శాఖ, పోలీస్, ఫైర్, వైద్యారోగ్య శాఖ, పంచాయతీరాజ్ తదితర అధికారులందరి సేవలను ఆయన కొనియాడారు.పంచాయతీరాజ్ విభాగంలోని పలు పంచాయతీల కార్యదర్శుల సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియా డారు.

రీ సర్వే పరిశీలించిన కలెక్టర్ దివాకర టీఎస్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలంలో చేపట్టిన భూముల రీ సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ శుక్రవారం పరిశీలించారు. ఈశ్వరమాధారంలో జరుగుతున్న రీసర్వేను తహసీల్దార్ డి. సైదుల తో కలిసి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడారు. సర్వే చేసేటప్పుడు రైతుల వివరాలు సరిహద్దులు పక్క రైతుల వివరాలు వారి సమక్షంలోనే సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు పలు సూచనలు,సలహాలు చేశారు.అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఫ్రీ సర్వేను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. మండలంలో మూడు గ్రామాలను భగత్ వీడు, ఈశ్వర మాదారం, మల్లేపల్లి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు తహసిల్దార్ డి సైదులు, ఆర్ ఐ లు రాము, జ్యోతి, రెవెన్యూ సిబ్బంది, సర్వే బృందాల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్‌కు లంచం డిమాండ్



* ముగ్గురు ఉద్యోగులపై వేటు
* ఎస్సీ అభివృద్ధి శాఖ సిబ్బంది సస్పెన్షన్

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:పదవీ విరమణ పొందినతోటి ఉద్యోగిపింఛను ప్రతిపాదనలు పంపడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు లంచం డిమాండ్ చేసిన ముగ్గురు ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ తేజస్ నండ్‌లాల్ పవార్ కొరడా ఝళిపించారు. ఈ మేరకు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌లను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నారు. షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) అభివృద్ధి శాఖలో విధులు నిర్వర్తించిన ఓ ఉద్యోగిని గత మార్చి నెలలో పదవీ విరమణ పొందారు.అయితే ఆమెకు రావాల్సిన పింఛను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తాలూకు ఫైలును (పెన్షన్ ప్రపోజల్) ఎప్పటికప్పుడు పై కార్యాలయానికి పంపించాల్సి ఉండగా.. గతంలో పని చేసిన అధికారినితో పాటు సంబంధిత విభాగ ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించారు. ఆ శాఖకు చెందిన గతంలో పనిచేసిన సీనియర్ అధికారినితో .పాటు సీనియర్ అసిస్టెంట్ జి.రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.యాదగిరి, అటెండర్ బి.రాము బాధితుడి నుంచి పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేశారు. అడిగిన మొత్తం ఇస్తేనే ఫైలుపై సంతకాలు చేసి ముందుకు పంపుతామని చెప్పడంతో ఆ మొత్తం ఇచ్చేందుకు బాధితురాలు నిరాకరించడంతో నెలల తరబడి ఫైల్ కదలకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వీసు ముగిసి నెలలు గడుస్తున్నా లంచం ఇవ్వలేదనే సాకుతో తన పెన్షన్ ఫైలును కదలకుండా అడ్డుకుంటున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఆవేదనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్..దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారులు జరిపిన విచారణలో ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన మాట వాస్తవమేనని, విధుల్లో తీవ్ర అలసత్వం,బాధ్యతారాహిత్యం ప్రదర్శించారని తేలింది.విచారణ నివేదిక ఆధారంగా సీనియర్ అసిస్టెంట్ రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, అటెండర్ రాములను తక్షణమే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు వెలువరించారు. దింటితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అధికారిని పై సైతం సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విధుల్లో అలసత్వం వహించినా, ప్రజలను లేదా విశ్రాంత ఉద్యోగులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ లంచాల కోసం వేధించినా ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నండ్‌లాల్ పవార్ ఈ సందర్భంగా హెచ్చరించారు

వైద్య రంగంలో ప్రతిభ కనబరిచిన

వైశ్య యువతికి ఘన సన్మానం



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి:ఆల్ ఇండియా మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలో 7346 వ ర్యాంకు సాధించిన డాక్టర్ జ్యోతిర్మయిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈ సత్కార కార్యక్రమం జరిగింది.ఈగ శ్రీను,రమ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.వారిలో పెద్ద కుమార్తె అయిన జ్యోతిర్మయి జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించడం ఆర్యవైశ్యులకు గర్వకారణమని సంఘం నాయకులు పేర్కొన్నారు.ఈసందర్భంగామెమెంటో, పూలమాలలు,దుశ్శాలువలతో ఆమెను సత్కరించారు.అనంతరం డాక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ,ఈ ర్యాంకు తల్లిదండ్రుల కృషి, ప్రోత్సాహంతోనే సాధించానని,వారి కలను నిజం చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు.తన కృషిని గుర్తించి సన్మానించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు గిరిధర్ గుప్తా,19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ, జ్ఞానేశ్వర్ గుప్తా, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాళ్ల నరసింహారావు, వేమిశెట్టి కిషోర్, ఇమ్మడి కృష్ణమూర్తి, నాళ్ల వీరన్న, వేణుగోపాల్,శ్రీరంగం ఉపేందర్,మాలె శ్రావణ్,ఇమ్మడి రవి, జంగాల సదాశివుడు, మా శెట్టి రవికుమార్, లక్ష్మీకాంతారావు, ఈగ రమేష్, కోదుమూరు వీరభద్రం,కొత్త సోమన్న,సోమ శ్రీనివాస్,గెల్లి మురళి, ఇందిరా,నాళ్లమహేశ్వరి,జంగాలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా ఎన్ఎస్ఎస్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: కరీంనగర్ జిల్లా ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ 2005ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎన్ఐసి పూర్వ వాలంటీర్ చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన పత్తేం శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ 50ఇయర్స్ గోల్డెన్ జూబ్లీ వారోత్సవాలనువైభవంగా నిర్వహించిన సందర్భంగా ఈ వేడుకల్లో భాగంగా మాజీ వాలంటీర్లు, యూత్ అవార్డు గ్రహీతలు, నేషనల్ అవార్డీలు,అలాగే ఎన్ఎస్ఎస్ ఎన్ఐసి పలు క్యాంపుల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపైకి చేరారు.50సంవత్సరాల ఈ మైలురాయిని పురస్కరించుకుని విద్యార్థులు చేసిన సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,కేయూ వైస్ ఛాన్సలర్ కె ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్ వి రామచంద్ర,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ కలిసి ఈ ఎన్ఎస్ఎస్ డేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొ ఫె సర్లు కిష్టయ్య, తాళ్లపల్లి మనోహర్,సురేష్ లాల్,రమణ,ఆర్ ప్రవీణ్ కుమార్,సత్యనారాయణ యాదగిరి,ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీ,జ్యోతి,ఎన్ఎస్ఎస్ అవార్డీలు కొండ రవి,కళింగ శేఖర్, ఏ కిరణ్,అలువాల విష్ణు,రవి ప్రసాద్,మధు, ఎన్ఐసి పత్తేం శ్రీనివాస్, మాజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్, జబర్దస్త్ కమెడియన్ జీవన్,జబర్దస్త్ రాజమౌళి,వడ్లకొండ అనిల్,బుర్ర సతీష్,నాగరాజు,మధు,ప్రవీణ్,అశోక్, శ్రీనివాస్,ఓరుగంటిశేఖర్,పెద్దసంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

భారీ వర్షాలవల్ల పాలేరుకు పోటెత్తిన వరద



* అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని చెరువుల్లో 25 నుంచి 30 శాతం వరకు నీరు చేరినట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెలిపారు. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పాలేరు జలాశయానికి భారీ వరద వస్తున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం ఆయన ఐబీ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లుతో కలిసి పాలేరు జలాశయాన్ని పరిశీలించారు. జలాశయానికి చేరుతున్న వరద ఉధృతిని,నీటి మట్టాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి సుమారు 13 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని కలెక్టర్ తెలిపారు. గురువారం రాత్రి జలాశయం అలుగు పారే పరిస్థితికి చేరుకోవడంతో నీరు వృథాగా వెళ్లకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జలాశయం ఎడమ కాలువ, చిన్న కాలువలకు నీటిని విడుదల చేయడంతో పాటు మిషన్ భగీరథ, నర్సింహులగూడెం లిఫ్టులను కూడా ఆన్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలాశయానికి వస్తున్న వరద నీటిని ఒడిసి పట్టుకుని జిల్లాలోని అన్ని చెరువులను నింపుతున్నామని అన్నారు. జలాశయంలో నీటి మట్టాన్ని 22 అడుగుల వరకు ఉంచి, ఆ మేరకు నీటిని విడుదల చేస్తూ చెరువులను నింపుతామని తెలిపారు.ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు తాగునీటి అవసరాలకు డిసెంబర్ వరకు సరిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లా ఆరెంజ్ జోన్‌లో ఉందని, రేపటికి ఎల్లో జోన్‌లోకి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అప్పటి వరకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

భక్తిభావం, ఐక్యతకు ప్రతీక గణనాథుడి శోభాయాత్ర



* శాంతియుత వాతావరణంలో నిమజ్జనోత్సవాలు నిర్వహించాలి

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా నిర్వహించే గణనాథుడి శోభాయాత్ర భక్తిభావంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ప్రతీకగా నిలుస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గణనాథుల నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాథుల శోభాయాత్రను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం త్రీటౌన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకుని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం గోదావరి తీరానికి తరలివెళ్తున్న గణనాథుల విగ్రహాలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, నాగ సీతారాములు, లక్ష్మీప్రసన్న, కోనేరు చిన్ని, లక్ష్మణరావు, యెర్ర కామేష్, దేవాదాయ శాఖ కార్యదర్శి రజని తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థినికి భారీ నజరానా



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గొల్లపల్లి సంజనకు అరుదైన గౌరవం దక్కింది. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 578 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినందుకు, శ్రీరామ్ చిట్స్ సంస్థ వారి 'పదవ తరగతి లక్ష్యం తెలంగాణ ప్రతిభావంతుల గుర్తింపు' కార్యక్రమం ద్వారా 2 లక్షల రూపాయల విద్యా పురస్కారాన్ని అందజేశారు.హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకుంది.అనంతరం పాఠశాలలో జరిగిన అభినందన సభలో సంజన తల్లిదండ్రులతో కలిసి పాల్గొని, ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, తరగతి ఉపాధ్యాయురాలు లక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపింది.ఈ ఏడాది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన చదువు అనుభవాలను పంచుకుంటూ దిశా నిర్దేశం చేసింది.గతంలో కూడా జిల్లా విద్యాశాఖ,పలు స్వచ్ఛంద సంస్థల వారు జిల్లా ప్రథమ స్థాన విజేత సంజనను సత్కరించారు.


దీన్ దాయల్ ఉపాధ్యాయ దేశానికి, బీజేపీకి చేసిన సేవలు ఎనలేనివి

మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: దీన్ దాయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా శుక్రవారం శ్రీనివాస్‌నగర్‌లో 279 డివిజన్ రోడమేస్టినగర్ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయనచిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దీన్ దాయల్ ఉపాధ్యాయ చేసిన సేవలు ఈ దేశానికి భారతీయ జనతా పార్టీకి ఎనలేనివన్నారు. చిట్టచివరి ప్రజలకు ప్రభుత్వ పలలు అందాలని నినాదం వారిది. వారి యొక్క ఆశయం సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ భానుచందర్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ వసుంధర మురళి గౌడ్ పులిరాజ్ అనిత శోభ పద్మ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్ గౌడ్ కు నివాళ్ళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: పటాన్‌చెరు నియోజకవర్గ నాయకులు, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ తండ్రి, స్వర్గీయ కుమార్ గౌడ్ ఇటీవల పరమపదించిన సందర్భంగా శుక్రవారం ఇస్నాపూర్‌లోని వారి నివాసానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారంవెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

తులిప్స్ హాస్పిటల్ ప్రారంభం


జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: రంగారెడ్డి నగర డివిజన్ రంగారెడ్డి నగర్ ప్రధాన రహదారిలో డాక్టర్ అర్పితా సంజయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తులిప్స్ హాస్పిటల్ నుశుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరిజ్ఞానంతో పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందజేస్తూ తులిప్స్ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు కాప సుబ్బారెడ్డి, యాదిరెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎస్.కె. షకీల్, టింకు గౌడ్, గంజి ఉదయ్, సోను, మేరీ తదితరులు పాల్గొన్నారు.



భావోద్వేగాల సమ్మేళనంగా సిగ్మా

'ఇందులో రేడియో జాకీలా కనిపిస్తా. మంచి ఎమోషనల్ క్యారెక్టర్ నాది. అన్ని రకాల ఎమోషన్స్‌నీ ఇందులో ప్రజెంట్ చేశాను. మంచి యాక్షన్ అడ్వెంచర్ కామెడీ సినిమా ఇది. ఫ్యామిలీతో కలిసి హాయిగా చూడొచ్చు' అని ఫరియా అబ్దుల్లా అన్నారు. సందీప్‌కిషన్ కథానాయకుడిగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో రూపొందిన 'సిగ్మా' చిత్రంలో ఫరియా కథానాయిక. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈచిత్రం అక్టోబర్ 2న విడుదల కానున్నది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఫరియా అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'సందీప్‌కిషన్, నేనూ కలిసి ఎప్పట్నుంచో ఓ సినిమా చేయాలనుకుంటున్నాం. ఫైనల్‌గా సిగ్మాతో కుదిరింది. జూమ్ కాల్‌లో జేసన్ ఈ కథ చెప్పారు. కథ విన్న తర్వాత ఆయన్ను 'వయసెంత?' అనడిగాను. 24ఏళ్లని చెప్పారు. నాకు చాలా ఇన్‌స్పిరింగ్‌గా అనిపించింది. ఒక సూపర్‌స్టార్ కొడుకు అనే ఫీలింగ్ ఆయనలో మచ్చుకైనా కనిపించదు. వినయంగా, ఫ్రెండ్లీగా ఉంటారు. తొలి సినిమా అయినప్పటికీ ఎంతో క్లారిటీగా, విజన్‌తో సినిమా తీశారు' అని తెలిపింది ఫరియా అబ్దుల్లా. 'సిగ్మా' లాంటి మంచి ప్రాజెక్ట్‌తో తమిళంలో ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని, తమన్ బీజీఎం, పాటలు నెక్స్ట్ లెవెల్లో ఉంటాయని ఫరియా పేర్కొన్నది.

విలన్లపై విరుచుకుపడే వయొలెంట్ డాక్టర్?



అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో రజనీకాంత్ చేస్తున్న 'ధర్మన్' సినిమాలో తొలిసారి తలైవా డెడ్లీ డాక్టర్‌గా కనిపించబోతున్నారు. ప్రస్తుతం కోలీవుడ్‌లో ఈ సినిమాలోని ఆయన పాత్ర తీరుతెన్నులపై ఇప్పటికే రకరకాల కథనాలు వెలువడుతున్నాయి. సర్జికల్ స్కాల్పెల్‌తో ఆపరేషన్ థియేటర్‌లోనే విలన్లపై విరుచుకుపడే వయొలెంట్ డాక్టర్‌గా ఇందులో రజనీకాంత్ కనిపిస్తారట. ఓ వైపు మృదుస్వభావిగా రోగులకు వైద్యం చేస్తూ, మరోవైపు నేరస్థుల పాలిట కాలయముడిగా రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ ఉంటుందని తెలుస్తున్నది. ఈ సినిమాలో రజనీ కేవలం డాక్టర్‌గానే కాక, విద్యార్థులకు చదువు చెప్పే ప్రొఫెసర్‌గా కూడా కనిపిస్తారట. రజనీకాంత్ కెరీర్‌లోనే ఈ తరహా పాత్ర చేయడం ప్రథమమని చిత్రబృందం చెబుతున్నది. సూపర్‌స్టార్ అభిమానులకు ఈ సినిమా ఓ విజువల్ ఫీస్ట్‌లా ఉండబోతున్నదని సమాచారం. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ప్రముఖ నటుడు కమల్‌హాసన్ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన ఓ ప్రత్యేక పాత్రలో కనిపిస్తారని వినికిడి.



బుల్లితెరపై తన నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో విశేషమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్న నటి తేజస్విని గౌడ. ప్రముఖ బుల్లితెర నటుడు, బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి భార్యగా కూడా ఆమె తెలుగు ప్రేక్షకులకు బాగా సుపరిచితురాలు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తేజస్విని, తన లేటెస్ట్ ఫొటోషూట్‌లు, పర్సనల్ లైఫ్ విశేషాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే తేజస్విని ఇటీవల పర్పుల్ కలర్ మోడర్న్ గౌనులో చేసిన ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించే ఈ చిన్నది, ఈ రకమైన వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో చాలా క్యూట్‌గా, గ్లామరస్‌గా దర్శనమిచ్చింది. లూజ్ హెయిర్, సింపుల్ మేకప్, ఆకట్టుకునే నవ్వుతో ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఒకవైపు ట్రెడిషనల్ వేర్‌లో పద్ధతిగా కనిపిస్తూనే, మరొకవైపు వెస్టర్న్ గౌన్లలో ఎంతో అందంగా మెరిసిపోతూ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొడుతోంది. ఈ లేటెస్ట్ క్యూట్ పిక్స్ చూసిన అభిమానులు, నెటిజన్లు "బ్యూటిఫుల్", "చాలా క్యూట్‌గా ఉన్నారు" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ మంచి క్రేజ్ ఉన్న తేజస్విని, తమిళ బెలివిజన్ పరిశ్రమలో పలు ప్రముఖ సీరియళ్లలో నటించి మెప్పించారు. ముఖ్యంగా జీ తమిళం ఛానల్‌లో ప్రసారమైన 'విద్యా రాణి' సీరియల్ ఆమెకు తమిళంలో విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇందులో శీర్షికా పాత్ర (టైటిల్ రోల్) పోషించిన తేజస్విని, తన నటనలోని భావోద్వేగాలు, సహజత్వంతో తమిళ ఇళ్లల్లో కుటుంబ ప్రేక్షకులను అలరించారు. తమిళ ప్రాజెక్ట్‌లతో పాటు అమర్‌దీప్ చౌదరితో వివాహం తర్వాత కూడా తన నటనను కొనసాగిస్తూ సోషల్ మీడియాలోనూ నిత్యం యాక్టివ్‌గా ఉంటారు. డిఫరెంట్ రోల్స్ ఎంచుకుంటూ తమిళ, తెలుగు నాట సమానమైన ప్రజాదరణ పొందుతూ బుల్లితెరపై విజయవంతంగా దూసుకుపోతున్నారు. కన్నడ, తెలుగు, తమిళ భాషల్లో వరుస ఆఫర్లు పొందుతూ సౌత్ ఇండియన్ బెలివిజన్ రంగంలో లీడింగ్ నటీమణులలో ఒకరిగా పేరు గాంచారు.



ఓటీటీలోకి వచ్చేస్తున్న నయనతార లేటెస్ట్ మూవీ

లేడీ సూపర్ స్టార్ నయనతార, యువ నటుడు కవిన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన తాజా రొమాంటిక్ కామెడీ డ్రామా 'హాయ్'. ఆగస్ట్ 28న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. బాక్సాఫీస్ వద్ద సందడి చేసిన కొన్ని రోజులకే ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఓటీటీ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ 'జీ5' సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్‌ను సంస్థ అధికారికంగా ప్రకటించింది. విష్ణు ఎడవన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 25 నుంచి ప్రముఖ ఓటీటీ వేదికైన 'జీ5'లో స్ట్రీమింగ్ కానుంది. "మీకు ఇష్టమైన రొమాంటిక్ రైడ్‌కి 'హాయ్' చెప్పడానికి సిద్ధంగా ఉండండి" అంటూ సోషల్ మీడియా ద్వారా ఈ వార్తను జీ5 సంస్థ వెల్లడించింది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారికి, మళ్లీ చూడాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని చెప్పవచ్చు.

దసరా, హిట్ 3 రికార్డులు బద్దలు..

నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్ కొట్టిన ప్యారడైజ్



నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ది ప్యారడైజ్ బాక్సాఫీస్ దగ్గర భారీ ఓపెనింగ్ అందుకుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిలీజ్‌కు ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్‌తో హైప్ క్రియేట్ చేసిన ఈ సినిమా.. తొలిరోజు వసూళ్లలోనూ తన సత్తా చాటింది. తాజా సమాచారం ప్రకారం ది ప్యారడైజ్ ఇండియాలో తొలిరోజు ఇప్పటివరకు రూ.34.65 కోట్ల నెట్ వసూళ్లు సాధించిందని తెలుస్తుంది.

ఈ కలెక్షన్స్ ఇంకా ఫైనల్ కాకపోవడంతో ఫస్ట్ డే పూర్తయ్యే సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ది ప్యారడైజ్ తొలి రోజు వసూళ్లు నాని గత సినిమాల ఓపెనింగ్ రికార్డులను దాటేశాయి. ఇప్పటివరకు నాని కెరీర్‌లో మంచి ఓపెనింగ్స్ అందుకున్న దసరా, హిట్: 3 కేస్ సినిమాలను కూడా ఈ మూవీ దాటేసింది.

దసరా తొలి రోజు సుమారు రూ.23.20 కోట్ల వసూళ్లు సాధించగా, హిట్: 3 కేస్' ఫస్ట్ డే దాదాపు రూ.21 కోట్ల రేంజ్‌లో వసూళ్లు రాబట్టింది. ఈ నేపథ్యంలో ది ప్యారడైజ్ ఓపెనింగ్ నానికి కొత్త బెంచ్‌మార్క్‌గా నిలిచింది. ది ప్యారడైజ్‌కు తెలుగు మార్కెట్‌లోనే అత్యధిక రెస్పాన్స్ లభించిందని తెలుస్తుంది. తాజాగా సమాచారం ప్రకారం తెలుగు వెర్షన్ ద్వారా రూ.25.10 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. హిందీలో రూ.1.82 కోట్లు, తమిళంలో రూ.1.02 కోట్లు నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నాని క్రేజ్, భారీ థియేట్రికల్ రిలీజ్, ముందస్తు బుకింగ్స్ సినిమాకు భారీ ఓపెనింగ్ రావడానికి రిలీజ్‌కు ముందే 'ది ప్యారడైజ్' అడ్వాన్స్ బుకింగ్స్ భారీ స్థాయిలో నమోదయ్యాయి. దసరా తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో ది ప్యారడైజ్ పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ స్థాయిలో రూపొందించిన ఈ యాక్షన్ డ్రామాలో నాని పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపించారు. రిలీజ్‌కు ముందు అడ్వాన్స్ బుకింగ్స్‌లోనూ ఈ సినిమా మంచి జోరు చూపించింది. ప్రస్తుతం అందుతున్న ఫస్ట్ డే లెక్కలతో నాని కెరీర్‌లోనే ది ప్యారడైజ్ బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచింది. అయితే ఫైనల్ డే1 కలెక్షన్స్ వెల్లడైన తర్వాత ఈ రికార్డు సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.